## 14 పాలిటెక్నిక్ కాలేజీల్లో..

మరోవైపు 14 ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీల్లో 686 పోస్టుల భర్తీకి సాంకేతిక విద్యా శాఖ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించింది. అందులో 320 బోధన సిబ్బంది పోస్టులు ఉండగా, 366 బోధనేతర సిబ్బంది పోస్టులు ఉన్నాయి. మరో 11 సెకండ్ షిఫ్ట్ పాలిటెక్నిక్ కాలేజీల్లోనూ 199 పోస్టుల భర్తీకి సంబంధించిన ప్రతిపాదనలు ప్రస్తుతం సీఎం పరిశీలనలో ఉన్నాయి. మొత్తంగా ఈ రెండు కేటగిరీల కాలేజీల్లో 399 బోధన సిబ్బంది పోస్టులు ఉన్నాయి. వాటి భర్తీకి త్వరలోనే ఆమోదం లభించనుందని సాంకేతిక విద్యాశాఖ భావిస్తోంది. ఇందులో 90% పోస్టులను డైరెక్టు రిక్రూట్‌మెంట్ ద్వారా భర్తీ చేయాల్సి ఉంటుందని, 10% పోస్టులను పదోన్నతులపై భర్తీ చేయాల్సి ఉంటుందని అధికారులు పేర్కొన్నారు.